18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 పేజీలు 11

# నగర సమస్యలపై ప్రత్యేక దృష్టి

## శేరిలింగంపల్లి జోన్‌లో పర్యటించిన మేయర్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నగర సమస్యల పై ప్రత్యేక దృ్యాష్టి సారించినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. నగరంలో పలు వార్డులో సమస్యలు తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయుటకు జోనల్ లోని ఆయా విభాగాల ఉన్నతాధికారులతో పాటు సంబంధిత కార్పొరేటర్ లతో కలిసి శానిటేషన్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ, కాలనీలలో దీర్ఘకాలిక సమస్యల పై దృ్యాష్టి సారించి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఇప్పటికీ వరకు సుమారు 15 వార్డులో లో పర్యటించి వివిధ సమస్యలతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృ్యాషి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం హాఫీజ్ పేట్ లోని పలు కాలనీలలో మేయర్ పర్యటించి శానిటేషన్, కుక్కల బెడద

మిగతా 2లో

# అభివృద్ధి పనులకే ప్రాధాన్యత

## ఎమ్మెల్యే మాగంటి

### మధురానగర్ డి-బ్లాక్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రజా క్షేత్రంలో అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ముందుగా మధురానగర్ డి-బ్లాకు పార్కులో వాకింగ్ ట్రాక్‌పై మట్టి, పార్కులో లాన్ ఏర్పాటు, గ్రీనరీ మొక్కలు తదితర 12 లక్షల రూపాయల పునః నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జి-బ్లాకు పార్కులో ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం తదితర వాటికోసం సుమారు 11 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి మాట్లాడుతూ నియోజకవర్గంలో అడుగడుగునా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, జీహెచ్ఎంసీ అధికారులు రామచంద్రరావు, యూబీడీ ఇన్స్‌పెక్టర్ విక్రమ్‌చంద్ర, మధురానగర్ కాలనీ అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, ఉపాధ్యక్షులు మనోహర్‌రావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి.హనుమంతరావు, సభ్యులు రాజేంద్ర ప్రసాద్, సానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, కాలనీ నేతలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ..తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయింపులో ఘోర విఫలం

- ఇద్దరు కేంద్ర మంత్రులున్నా...ఎంపీలను గెలిపించినా తెలంగాణకు నయా పైసా ఇవ్వలే
- అంకెల గారడిలా కేంద్ర ఆర్థిక బడ్జెట్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025-26 ఆర్థిక బడ్జెట్ కేవలం అంకెల గారడిలా ఉందే తప్ప, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఒనగూరిన ప్రయోజనం ఏమిలేదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలమైందని వారు దుయ్యబట్టారు. టీపీసీసీ ఇచ్చిన పిలువు మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు సోమవారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాని కి తీరని అన్యాయం జరిగిందని ధ్వజమెత్తా రు. తెలంగాణ నుంచి బీజేపీకి 8 మంది ఎంపీ లను గెలిపించినా, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, తెలంగాణ రాష్ట్రానికి ఒక్క నయా పైసా కేటాయించక పోవడం బాధాకరమన్నా రు. తెలంగాణకు ఎన్నో చేస్తున్నామని ప్రగల్భాలు పలికే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, నాయకులు తెలంగాణకు కేటాయించిన నిధుల విషయమై, ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెబుతారని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు నిర్మాణం, ఔటర్ రింగ్ రోడ్ల కోసం నిధులు కేటాయించ క పోవడం అన్యాయమన్నారు. బడ్జెట్ కేటా యింపులో కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిసారి చిన్నచూపు చూస్తూ తీరని అన్యాయం

మిగతా 2లో



# గణిత శాస్త్రం అన్ని శాస్త్రాల అభివృద్ధికి దోహదపడుతుంది

## స్టాన్లిలో ప్రారంభమైన బోధకుల అభివృద్ధి కార్యక్రమం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్, స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గణిత విభాగం ఆధ్వర్యంలో సోమవారం బోధకుల అభివృాఎద్ధి కార్యక్రమం ప్రారంభమైంది. ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ పద్ధతులలో జరుగుతుంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వక్త ప్రొఫెసర్ ఎన్ కిషన్ (ఉస్మానియా యూనివర్సిటీ, గణిత విభాగాధిపతి) హాజరయ్యారు. మొదటగా ప్రోగ్రామ్ కన్వీనర్ డా. కే ఎల్ వసుంధర స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ అభివృాఎద్ధి చెందుతున్న రంగమని, ఇది క్వాంటం మెకానిక్స్ సూత్రాలను ఉపయోగించి గణనాత్మక పరిష్కారాలను అందిస్తుందని అన్నారు. గణిత శాస్త్రం అల్గారిథమ్స్ ని రూపొందించడం, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి అంశాలకు సాంకేతిక మద్దతును ఇస్తోందని తెలిపారు. విజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి అనురాధ గారు మాట్లాడుతూ, క్వాంటం కంప్యూటింగ్ లో గణితశాస్త్రము కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ, గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలు అభివృాఎద్ధి అవ్వడానికి ఎంతగానో సహకరించిందని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో పనిచేయాలనుకునే వారికి గణిత శాస్త్రంలో బలమైన పట్టు ఉండడం ఎంతో అవసరమన్నారు. ముఖ్య వక్త గా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రొ. ఎన్ కిషన్ గారు మాట్లాడుతూ, క్వాంటం కంప్యూటింగ్ అనేది గణనాత్మక శక్తిలో విప్లవాత్మక మార్పులను తెచ్చే సాంకేతికత అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ సహాయంతో ఔషధ పరిశోధన, పదార్థ శాస్త్రం మొదలగు రంగాలలో విప్లవాత్మక మార్పులు తెచ్చే అవకాశం ఉందని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్ కృాఎత్రిమ మేధకు సంబంధించిన మోడల్ లను మరింత సమర్థవంతంగా తయారు చేస్తోందని వివరించారు.. గణిత శాస్త్రాన్ని అధ్యయనం చేసి క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని మరింత అభివృాఎద్ధి చేయడానికి రీసర్చ్ స్కాలర్లు, ప్రొఫెసర్లు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్య వక్త గా హాజరైన డా. షేక్ అహ్మద్ (ఓక్షన్ యూనివర్సిటీ, హైదరాబాద్) మాట్లాడుతూ, క్వాంటం కంప్యూటింగ్ శబ్ద సంకేతాల గతి విధానాలు మరియు క్వాంటం యాదృాఎచ్ఛిక సంఖ్య ఉత్పత్తి టెక్నాలజీలు అనేక పరిశ్రమలలో విప్లవాత్మక మార్పులను తెచ్చే అవకాశం ఉందని చెప్పారు. చివరగా ముఖ్య వక్తలైన ప్రొఫెసర్ ఎన్ కిషన్, డాక్టర్ షేక్ అహ్మద్ లకు అధ్యాపక బృాఎందం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల పాటు జరిగే ఈ బోధకుల అభివృాఎద్ధి కార్యక్రమానికి కన్వీనర్ డా. మైత్రేయి గారు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ శ కే కృాఎష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , కళాశాల డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , గణిత విభాగ అధ్యాపకులు డా. శిరీష, డా. విద్యా భార్గవి, అనూష, సాయిరాం మరియు ఇతర విభాగాధిపతులు, ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ..తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయింపులో ఘోర విఫలం

**మొదటి పేజి తరువాయి :**చేస్తోందని వారు విమర్శించారు. ఇకనైనా తమ పద్ధతి మార్చు కోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ వివక్షతను ఎక్కడిక్కడే ఎండకడతా మన్నారు. నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిన అన్యాయా న్ని గడప గడపకు తీసుకుని వెళ్లి, ప్రజల్లో విస్తృాఎత ప్రచారం చేస్తామని కాంగ్రెస్ నాయకు లు హెచ్చరించారు. త్వరలో ఎన్నికలు జరగ బోయే రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటా యింపు చేశారని తెలిపారు. ఎన్డీఏ భాగస్వా మ్య రాష్ట్రాలకే అత్యధిక నిధులను కేటాయించారని తెలిపారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ రాష్ట్రం వాటా 5 శాతం ఉన్నా, బడ్జెట్ లో నిధులు ఏ మాత్రం కేటాయించక పోవడం గర్హనీయమన్నారు. పన్నుల రూపం లో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లినా, రాజ కీయ కారణాలతోనే తెలంగాణ రాష్ట్రం పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్టానికి బీజేపీ సర్కార్ తీరని ద్రోహం చేసిందని, ఇది సరైన విధానం కాద న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు జీఎన్ వీ సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, గుండా నిరంజన్, రాందాస్ సంతోష్ ముదిరా జ్, డివిజన్ ల అధ్యక్షులు సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పోతుల వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, బి.మోహన్ రాజ్, బాబు, సత్యనారాయణ, సిరిగిరి రాజు, వెంకటేష్, షేక్ జన్ బీ, సయ్యద్ మబ్బు,శ్రీరామ్, కన్నా, ఇస్తారీ, చెన్నారెడ్డి, కన్నెమల్ల నాగరాజు, ప్రభ, శారద,ఆశా, అర్వరాజు, ప్రసాద్ యాదవ్, బాలరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నగర సమస్యలపై ప్రత్యేక దృష్టి



**మొదటి పేజి తరువాయి :**నివారణకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మేయర్ ఆర్టీసీ కాలనీలో శానిటేషన్, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వెడల్పు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, పార్కు అభివృాఎద్ధికి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నలగండ్ల చెరువులో సి అండ్ వేస్ట్ తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు అభివృాఎద్ధికి సి ఎస్ ఆర్ పద్ధతిలో చేస్తున్న నేపథ్యంలో రాంకీ వాళ్ళు వ్యర్థాలను తీసుకొని పోవడం లేదని అందుకు వెంటనే రాంకీ ప్రతినిధులతో మాట్లాడి వ్యర్థాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నవోదయ కాలనీ సివరేజ్ వాటర్,సెంట్రల్ యూనివర్సిటీ నుండి వరద నివారణకు చేపట్టే పనులను మేయర్ పరిశీలించారు. మేయర్ వెంట కార్పొరేటర్ పూజిత, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సి.ఈ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ ఈ శంకర్ నాయక్, డిసి ముకుంద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజన మహిళ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

### మల్కాజిగిరి, కుషాయిగూడ ఏసీపీలతో మర్యాద పూర్వక కలయిక




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నూతనంగా ఎన్నికైన దళిత బహుజన మహిళ సేవా సంఘం సభ్యులు సోమవారం మల్కాజిగిరి ఏసీపి చక్రపాణి, కుషాయిగూడ ఏసీపీ టి.మహేష్ లను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ..మౌలాలి భరత్ నగర్ లో నూతనంగా తమ సంఘ కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేయబోయే కార్యక్రమాలను వివరించి, తమకు సహకరించాలని దళిత బహుజన మహిళ సేవా సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన మహిళ సేవా సంఘం ఫౌండర్ భట్టు భాగ్యారాణి మాదిగ, ప్రధాన కార్యదర్శి షేక్ జాన్ బీ, జాయింట్ సెక్రటరీ రషీద్ ఫాతిమా, భట్టు హన్మంతరావు, ఎండి గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# 'సంపూర్ణత'



ప్లేట్ ద స్కూల్ (కర్మన్‌ఘాట్)15వ వార్షికోత్సవం ఆటాపాటలతో సమ్మోహ నంగా జరిగింది. రవీంద్రభా రతిలో జరిగిన ఈ వేడుకలో వివిధ సాంస్కృత సంబరాల్ని నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని ఫ్యాకల్టీని, పేరెంట్స్‌ను, స్టుడెంట్స్‌ను అభినందించారు. దిపింతి, జయలక్ష్మిసునిత,సింపుల్ దయమ, తెహ్నీత్‌లు వేడుకను సమన్వయం చేసారు. సంపూర్ణత శీర్షికన ఈ సంబరాలు జరిగాయి. –**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**



# లైబ్రరీలో వసంతపంచమి



హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చిక్కడపల్లి ప్రాంగణంలో వసంత పంచమిని పురస్కరించుకుని సరస్వతీమాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ ఛైర్మెన్ ఉపేందర్‌రెడ్డి, నగర గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్ పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి, కార్యదర్శి పి.పద్మజ, బీఆర్ఎస్ నేతలు కే.రామ్మూర్తి ముదిరాజ్ లల్లూ, రోహిత్ , సుకేశ్, వెంకటేశ్ యాదవ్,అవినాశ్ శాస్త్రి, మహేందర్, యాదమ్మ, రేణుక సంస్థ సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సందర్భంగా పెన్నులను బహుకరించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## యూనియన్ బడ్జెట్- 2025 అవగాహన సదస్సు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వాణిజ్య శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రాజనీతి శాస్త్రాలు, విభాగాల ఆద్వర్యంలో యూనియన్ బడ్జెట్–2025 పై సదస్సును ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫెలో ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్ నర్సింగమ్ హాజరై మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్ – 2025 కేటాయింపులు, ఆదాయం పన్ను స్లాబుల గురించి, వికసిత భారత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు హాజరయ్యారు. అందులో భాగంగా కళాశాల విద్యార్థులకు క్రిజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. ఈ కార్యాక్రమ సమన్వయ కర్త సుబ్రహ్మణ్యం, ఇతర అద్యాపకులు శ్రీనివాసరెడ్డి, ఇందిర, గీత, శారదాదేవి, బాల, మహబూబ్, రమాదేవి, బాల , నాగరాజు, యాదగిరిరెడ్డి, నరసింహ్మ తదితరులు పాల్గొన్నారు.



సంగీత కచేరి : సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ సహ వ్యవస్థాపకులు రాధాకృష్ణ బోనాల 108గోదాన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత కచేరి నిర్వహించారు.రాధాకృష్ణ బోనాల (గాత్రం) ప్రతిభావంతంగా సాగింది. శ్రీనివాసాచారి(వయోలిన్), కౌండిన్య(మృదంగం), మోహన్ (తబలా)పై వాద్యసహకారాన్ని అందించారు.

# కులాల వారీగా కుల గణన లెక్కలను బహిర్గత పర్చాలి

### గ్రామాల వారిగా కులగణ లెక్కలు చెప్పాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిలకు 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### బి.సి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సమగ్ర సర్వే వివరాలను కులాల వారిగా బహిర్గత పరచాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామంలో చేసిన కుల గణన సర్వే వివరాలను బహిర్గత పరచాలన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 56 శాతం రిజర్వేషన్లు కెటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలితులను పాలకులను చేస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి బిసిలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లు కల్పించాలని, మాట మార్చి బిసిలను మోసం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని, బిసి ల రిజర్వేషన్ల అమలులో కాలయాపన పనికిరాదని, ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలకు వెళ్ళాలని దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# వ్యవసాయం, ఎగుమతి రంగాలపై తీసుకున్న ప్రగతిశీల చర్యలపై హర్షం

### - హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా

హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర బడ్జెట్లో వ్యవసాయం, ఎగుమతి రంగాలపై తీసుకున్న ప్రగతిశీల చర్యలపై హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రెండు సంవత్సరాల్లో కోటి మంది రైతులను సహజ వ్యవసాయ విధానాలకు మార్చే ప్రణాళిక మా సంస్థ పాటిస్తున్న సుస్థిరమైన, సేంద్రీయ వ్యవసాయ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానంగా ఉందని తెలిపారు. భారతదేశ వ్యవసాయ, పాడి పరిశ్రమలను బలోపేతం చేయడానికి సమగ్ర విధానాన్ని అవలంబించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ లోన్ పరిమితిని ఐదు లక్షలకు పెంచడం, ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన, అగ్రి డిస్ట్రిక్ట్ అభివృద్ధి ప్రోగ్రాం కింద పోస్ట్-హార్వెస్ట్ నిల్వలు, నీటి పారుదల, పంట వైవిధ్యం వంటి మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాల స్థిరమైన వృద్ధిని తీసుకురావడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో లక్షలాది మంది రైతులతో మాకు ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుంటే, ఈ విధానాలు రైతుల ఆర్థిక భద్రతను మెరుగుపరిచి, సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహించి, భారత వ్యవసాయ, పాడి పరిశ్రమలను అంతర్జాతీయంగా పోటీతత్వంగా మారుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్ ప్రవేశపెట్టడం, విభాగాల వారీగా లక్ష్యాలను నిర్దేశించడం, ప్రపంచ పోటీతత్వాన్ని పెంపొందించడానికి తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నామన్నారు. భారతీయ పాడి ఉత్పత్తుల ఎగుమతులను విస్తరించేందుకు మా సంస్థ కట్టుబడి ఉందన్నారు. ఈ నూతన విధానాలు ఎగుమతి ప్రక్రియలను సులభతరం చేస్తాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లు మరింత అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశాన్ని పెంచుతాయని తెలిపారు. భారతదేశంలో రెండో అతిపెద్ద లిస్టెడ్ డైరీ కంపెనీగా, ఈ చర్యలు వ్యవసాయ రంగం, గ్రామీణ సమాజ అభివృద్ధికి, భారతదేశాన్ని ప్రపంచ వ్యవసాయ ఆహార శక్తిగా మార్చే దిశగా వేగంగా ముందుకు తీసుకెళతాయని ఆశిస్తున్నాన్నారు. గ్రామీణ సమాజాన్ని సాధికారత చేయడం ద్వారా మహిళా శక్తిని పెంచి, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే అవకాశం ఈ కార్యక్రమాల ద్వారా లభిస్తుందని తెలిపారు.

## సరస్వతి కటాక్షంతో ప్రతి ఒక్కరూ బాగా చదవుకోవాలి: కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సరస్వతి కటాక్షంతో ప్రతి విద్యార్థికి జ్ఞాన సంపద మరింత పెంపొందాలని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆకాంక్షించారు. సోమవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ లోని అంబాభవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కార్పొరేటర్, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..సరస్వతి దేవి పుట్టిన రోజును వసంతపంచమిగా జరుపుకోవటం ఆనవా యతీగా వస్తుందని తెలిపారు. సరస్వతి కృప ప్రతి విద్యార్థిపై ఉండాలని, ఆమె దయ తో విద్యార్థులకు మరింత జ్ఞానాన్ని, ఏకాగ్రత ను ప్రసాదించాలని కోరారు. ఈ పర్వదినాన ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కిట్టు, నాగభూష ణం, నర్సింగ్ రావు, వెంకటేష్, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆపద మిత్ర వాలంటీర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యువజన-క్రీడా అధికారి ఎన్.సుధాకర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారి ఆదేశాలమేరకు సోమవారం సికింద్రాబాద్ బోట్స్ క్లబ్‌లోని యువజన సర్వీసుల సంచాలకుల కార్యాలయం ప్రాంగణంలో హైదరాబాద్ జిల్లా యువజన ,క్రీడా అధికారి ఎన్. సుధాకర్‌రావు ఆపద మిత్ర వాలంటీర్ శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి,హైడ్రా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. శ్యామ్‌సుందర్‌రెడ్డిలు పాల్గొని వాలంటీర్లకు తగిన అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం 12 రోజులపాటు నిర్వహించబడుతుందని, ఆసక్తిగల జిల్లాకు చెదిన యువతి,యువకులు తమ పేర్లను నమోదు చేసుకుని శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విపత్కర,వైఫరీత్యాలలో తమవంతు కర్తవ్యంను నిర్వహించాలని జిల్లా అధికారి ఎన్.సుధాకర్‌రావు కోరారు.




## ప్రజావాణికి ఏకంగా 1975 ఆర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఏకంగా 1975 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,ముకుదరెడ్డిలు పాల్గొని నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను సత్వరమే పరిష్కరిం చాలన్నారు. ప్రజల ఆర్జీలను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటా చారి,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు ఆర్. రోహిణి,జి. ఆశన్న,కోటాజీ,డి.ఎం.హెచ్.ఓ.డా. జె. వెంకటి,సుబ్రమణ్యం, ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామారావు రచన 'విచిత్రాలు' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీమానస ఆర్ట్ థియేటర్స్,జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'విచిత్రాలు'గ్రంథావిష్కరణ సభ త్యాగరాయగానసభలో నిర్వహించారు.. ' నా కోసమే నీవున్నదీ..'శీర్షికన ఈ సందర్భంగా సినీసంగీత విభావరి నిర్వహించారు..గట్టుపల్లి సీతారామరావు రచించిన పుస్తకం ఇది.నేటినిజం పత్రిక సంపాదకులు బైసదేవదాసు,ఆచార్య టి.గౌరీశంకర్(పూర్వ రిజిస్ట్రార్ , తెలుగు విశ్వవిద్యాలయం). బండారుపల్లి రామచంద్రరావు మానస అధ్యక్షులు, డా.లలిత వాణి రఘుశ్రీ(కీర్తిపురస్కార గ్రహీత , సంస్థ కార్యదర్శి ), జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ కార్యదర్శి పుస్తకరచయిత సీతారామారావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గ్రంథాన్ని రఘుశ్రీకి అంకితవిచ్చారు రచయిత సీతారామారావు.

# మనోహరంగా బాలల నృత్యాలు





ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వర్యంలో భారత రత్న టాటా సంస్మరణలో ఐకాన్ అవార్డును ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. జస్టిస్ బూర్గుల మధుసూదన్ , సమాజసేవకుడు సామ్రాట్ అతిథులుగా హాజరయ్యారు. సాయి సుప్రీతి, శ్రీవల్లి, సుదేష్టల సంప్రదాయ నృత్యాలు విశేషంగా అలరిం చాయి. వల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దత్తు,త్రినాథ్ బాబె (రక్షణశాఖ)లకు ఐకాన్ అవార్డు ప్రదానం చేసారు. బాలలను సత్కరించి బహుమతులను ప్రదానం చేసారు.

# నూతన క్యాలెండర్, డైరీ పంపిణీ



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. కారు పార్టీ ముద్రించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీలను ఆ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ సోమవారం నేతలకు, కార్యకర్తలకు స్థానిక ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ ఎల్లప్పుడు మనకు తోడుగా ఉంటున్న నేతలు, కార్యకర్తలు అలాగే ప్రతీ ఎన్నికల్లో నన్ను ఆదరిస్తున్న నియోజకవర్గం ప్రజల ఇంట నూతన క్యాలెండర్, గుర్తుగా డైరీ ఉండాలన్న మా నాయకులు మాగంటి గోపీనాథ్ ఆదేశం మేరకు ఎర్రగడ్డ డివిజన్‌లో నేడు క్యాలెండర్, డైరీల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు రాంచందర్, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ , రమణ, శివ, ప్రభాకర్, తరుణ్, నర్సింగ్, రాజు, చందు, రూపేష్ , నరేష్ , దారాసింగ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి చక్కని చదువు-రేపటి చిన్నారుల భవిష్యత్తు

### శ్రీ హర్ష స్కూల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన సబితా ఇంద్రారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 03):నేడు ఉపాధ్యాయులు చిన్నారులకు చక్కటి చదువు నేర్పిస్తే రేపటి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉస్కేమూరి నిరంజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఉపాధ్యాయులు చిన్నారులకు చక్కని చదువు నేర్పి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా కృషి చేయాలని అన్నారు. చిన్నారులకు చదువుల తల్లి సరస్వతి దీవెనలు మెండుగా ఉండాలని కోరుకున్నారు. చిన్నారులు తమ జీవితంలో ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

IN THE HON'BLE COURT OF THE
lst SENIOR CIVIL JUDGE CITY
CIVIL COURT AT: HYDERABAD
S.O.P. NO. 165 OF 2024
Between:
Kakulavaram Narsimha Reddy s/o Late K.Narayan Reddy, Aged: 58, Occ: Business, R/o: 8-7-92/192-1Road.No.9.C, Anupama Nagar Colony, Hasthinapuram (North) saroor Nagar, Vaishalinagar, K.V.Ranga Reddy. Hyderabad. T.S.500079.
..Petitioner.
and
1. Income Tax Department, Rep by its: Commissioner, I.T.Tower, A.C. Guards, Masab Tank, Hyderabad. T.S.500004.
2) All Concerned. ..Respondents
Whereas the above named petitioners filed the OP for the grant of succession certificate to the estate deceased Late. Kakulavaram Satyamma w/o late. Kakulavaram Narayan Reddy in respect of Income Tax TDS refundable Kept the amount in PAN No.AKFPK6070P. din & Letter No. ITBA/COM/F/17/2024-25/ 1069948682 (1) In the above said account No.Consists Rs. 2,63,972/- Rs. Two Lakhs Sixty three thousand nine hundred and seventy two only. Annexed here too in favour of the petitioner. The Hon'ble court issued notice to you i.e., Respondents take notice that the above said case was posted to 03-03-2025 at 10-30 Hrs. A.M.for your appearance. You are hereby called upon to appear before this Hon'ble Court on the above said date. Ins person or through advocate, failing which the case will be heard and decided as ex parte against you.
//By the order of he Hon'ble Court \\
Sd/- B.BASAWARAJ, Advocate,
16-11-16/1/2/A, Sripuram Colony,
Malakpet,Hyderabad.36. T.S.
P. No: 9247218150.

# జవహర్‌నగర్ కాంగ్రెస్ ఓబిసి చైర్మన్‌గా పసుపులేటి వీరభాస్కర్ రావు

## ● ఇప్పటిరవకున్న బీసీ కమిటీలన్ని రద్దు ● నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు : వీరభాస్కర్‌రావు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ ఓబిసి చైర్మన్‌గా పసుపులేటి వీరభాస్కర్ రావు నియమితులయ్యారు. ఈనియామకపత్రాన్ని మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా టిపిసిసి ఓబిసి సెల్ చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్ సోమవారం జిల్లా కార్యలయంలో అందజేశారు. ఈసందర్భంగా జిల్లా చైర్మన్ మాట్లాడుతూ...కష్టపడే వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు ఉంటుందన్నారు. పసుపులేటి వీరబాస్కర్‌రావు కాంగ్రెస్‌లో గత 25 ఏళ్లుగా పార్టీకి పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. అందుకే ఆయనకు జవహర్‌నగర్ కార్పోరేషన్ ఓబిసి చైర్మన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన చైర్మన్‌గా నియమితులైన వీరభాస్కర్ రావు మాట్లాడుతూ...ఈపదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న బీసీ కమిటీలు అన్ని రద్దు అయ్యాయని, నూతన కమిటీలో పదవులు ఆశించే వారు తమ పూర్తి వివరాలు (బయోడేటా)తన దృష్టికి తెస్తే అధిష్టానంతో మాట్లాడి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంతపెద్ద బాద్యత అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు హరివ ర్ధన్‌రెడ్డి, జిల్లా ఓబిసి చైర్మన్ రవి ముదిరాజ్, సీనియర్ నాయకులు తొటకూర వజ్రేష్‌యాదవ్, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, జిమ్మల దేవేందర్‌రెడ్డి, నాగరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుచుకోవద్దు

## నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రెంట్ చైర్మన్ విజిఆర్ నారగోని విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గతంలో బిసిల జనాభా లేక్కలు లేనందువల్ల మురళిధర్ రావు నివేదిక ప్రకారం 44%రిజర్వేషన్లను పెంచలేదు , కానీ ప్రస్తుతం బిసిల కులగణన నివేదిక వచ్చినందున జనాభా ప్రకారం విద్యా-ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 25% నుంచి 44% శాతానికి , స్థానిక సంస్థల రిజర్వేషన్లు 42% శాతానికి పెంచాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై అసెంబ్లీలో ప్రకటన చేసి జీవోను జారీ చేయాలి తప్ప అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఉపయోగం ఉండదని ఆయన పేర్కొన్నారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఫ్రంట్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. బీసీల రిజర్వేషన్లు పెంపు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిదే అయినందున ఈరెండు అంశాలపై అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి, జీవోను జారీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మిగిలిన 6 మంత్రి శాఖలను బిసిలకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీలు 70% పైగా వున్న బిసి-మహిళా-మైనారిటీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లను వారి జనాభా ప్రకారం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూని చెయ్యడం జరిగిందని ఆవేదన చెందారు.పార్టీల రిజిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం ఇది నేరమని , రాజ్యాంగం బిసి-మైనారిటీ-మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని చెబుతున్నదని అన్నారు..అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన కాంగ్రెస్-బిఆర్ఎస్ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చెయ్యాలని ఎన్నికల కమిషన్ ను కోరుతామని చెప్పారు. ఈ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని నారగోని ప్రకటించారు. ఈ సమావేశంలో ఫ్రంట్ కన్వీనర్లు కె బి శ్రీధర్,జె యల్ అశ్వీరాదం,యం బి గోపి, సలీం బాషా,పి పాల్,స్వామీజీ రాజులు,సూర్యనారాయణ,టి వి రామనర్స య్య,యం నర్సయ్య,కె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో,మావాటా బీసీలకు చెందాలి. 5శాంతం లేని మీపెత్తనం మాపై నా. ప్రొ.యుద్ధవీర్ కట్టా

హైదరాబాద్/ మేజర్ న్యూస్ :బీసీ రిజర్వేషన్ ల ప్రకారం రాజ కీయంగా, గ్రామ స్థాయినుండి, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో, బీసీ లకు చెందాలిసిన ప్రజల ఓటు ద్వారా ఎన్నిక్షల్లో రాజ్యాంగం ప్రకారం,బీసీ ల స్థానాలను స్థిరీకరించాలని బీజేపీ, మేధావుల ఫోరమ్, రాష్ట్ర, అధ్యక్షులు. ఆచార్య. యుద్ధవీర్ కట్ట డిమాండ్ చేసారు. నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం లొ ఆయన మాట్లాడుతూ, 54 శాతం ఉన్న బీసీ లను,రెడ్ల కాంగ్రెస్ ప్రభుత్వం చులకనగా చూస్తోందని. మంత్రులు ల్లో రెడ్లు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, బీసీలు ఎంతమందో రేవంత్ రెడ్డి ప్రజసలకు తెలియచేప్పాలని యుద్ధవీర్ డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ని ప్రభుత్వ నామీనేడెడ్ పదవుల్లో బీసీ, ఎస్సి లేంత మంది ఉన్నారో రేవంత్ చెప్పాలని ప్రొఫెసర్ డిమాండ్ చేసారు. బీసీ ల జనాభా దామాశా ప్రకారం జరుగనున్న సంస్థాగత, జిల్లా స్థాయి ఎన్నికల్లో, ఎమ్మెల్సీ , శాసన, పార్లమెంట్, స్థానాల్లో బీసీ ల జనాభా ప్రకారం సీట్లు కేటాయించాలని యుద్ధవీర్ డిమాండ్ చేశారు. తాము తిరగ బడకముందే ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయా లని ప్రొఫెసర్ హెచ్చరించారు.




# టీఎల్‌ఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఆవిష్కరణలో పాల్గొన్న టిఎల్ఎఫ్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ( టి ఎల్ ఎఫ్) డైరీ, క్యాలెండర్ ను మినిస్టర్ క్వార్టర్స్ లో సోమవారం ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. టిఎల్ఎఫ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమ సంస్థ టిఎల్ఎఫ్ అన్నారు. తెలంగాణ అభివృఎద్ధిలో మీ వంతు పాత్రను నిర్వర్తించాలని కోరారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు అధ్యాప కుల సమస్యలు వారికి వివరించి , పరిష్కారానికి కృఎషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సిద్దేశ్వర్ ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ యాదయ్య , వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం రామచందర్ , వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పట్లోల తిరుపతి రెడ్డి , టిఎల్ఎఫ్ నాయకులు ఎండి పర్వేజ్ , రఘు రాం రెడ్డి , బాబూలాల్, ఇతర టిఎల్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరాజ్ భట్‌కు జాతీయ తులసి సమ్మాన్ పురస్కారం



**ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్** :ప్రముఖ కథక్ నాట్యగురు రాఘవరాజ్ భట్ కు ప్రతిష్టాత్మక తులసి సమ్మాన్ లభించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృఎతిక శాఖ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి యేటా వివిధ రంగాల్లో విశిష్ఠ సేవలు అందించిన వారిని గుర్తించి గౌరవించే జాతీయ వురస్కారం తులసి సమ్మాన్ కు తెలుగు రాష్ట్రాల నుంచి రాఘవ రాజ్ భట్ ను ఎంపిక చేయడం విశేషం. తులసి సమ్మాన్ జాతీయ వురస్కారంతో రాఘవ రాజ్ భట్ ను మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభాయ్ సి. పటేల్ ఘనంగా సత్కరించారు. భారత్ ఫోక్ ఆర్ట్స అకాడమీ ద్వారా జానపద కళలకు ఆయన అందిస్తున్న సేవలకు ఈ వురస్కారం లభించింది. తెలుగు జానపద కళాబ్రహ్మ డా. గోపాల్ రాజ్ భట్ వారసుడు రాఘవ రాజ్ భట్. భారతీయ జానపద కళలను పరిరక్షిస్తూ పరివ్యాప్తి చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ సంగీత నృఎత్య కళాశాల లో ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు. కథక్, జానపద కళలకు అంకితమై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. పద్మవిభూషణ్ పండిట్ బిర్జు మహారాజ్ దగ్గర శిష్యరికం చేసి ఉత్తరాది కథక్ నృఎత్యాన్ని దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృఎత ప్రాచుర్యము కల్పించారు. వారి భార్య మంగళ భట్ కూడా ప్రముఖ కథక్ నాట్యగురుగా అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇరువురు ఆర్టిస్టిక్ డైరెక్టర్లు గా, కథక్ నాట్యగురువులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ, సిసిఆర్టీ, ఐసీసీఆర్ సంస్థల గుర్తింపు పొంది గత మూడున్నర దశాబ్దాలుగా వేలాది ప్రదర్శనలు ఇచ్చినట్లు రాఘవ రాజ్ భట్ తెలిపారు. తన తండ్రి గోపాల్ రాజ్ భట్ కు ఈ వురస్కారం అంకితం అని, ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం కళారంగానికి అంకితమై కళల పరిరక్షణకు కృఎషి చేస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీలో మళ్లీ కేజ్రీవాల్‌ను గెలిపించండి

## అమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలువు



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : ఆనాడు సీతమ్మ వారిలా అగ్ని పరీక్షలోకి దిగిన అరవింద్ కేజ్రివాల్ ను గెలిపించండి,నిజాయితీగా ప్రజల కోసం పని చేసే ఆమ్ ఆద్మీ పార్టి అభ్యర్థులనే గెలిపించండని తెలంగాణ రాష్ట్ర ఆప్ పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేశారు.ఫిబ్రవరి 5 వ తేది న ఢిల్లీ ఎన్నికలు ప్రపంచ ద్రుష్టి ని ఆకర్షిస్తున్నయనటం లో సందేహం లేదని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారం లిబర్టీ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. మోడీ అమిత్ షాలు ఢిల్లీ ఎన్నికలను చాల ప్రతిష్టాకరం గా తీసుకొని సామ, దాన, భేద, దండోపాయాలని వుపయోగించి ఎన్నికలలలో గెలవాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. కాని డెల్లి ప్రజలు తెలివయిన వారని, తమ అభివృఎద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్థం గా పని చేసే ప్రజా ప్రతినిధులనే ఎన్నుకుంటారని అన్నారు. గత ఎన్నికలలో డెల్లి ప్రజలు కేజ్రివాల్ ను గెలిపించి అది నిరూపించకున్నారని చెప్పారు. గత 10 సంవత్సరాలుగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అవినీతి లేకుండా, రాజ్యాంగం లో పొందు పరిచిన విద్య వైద్యాన్ని ప్రజలకు ఉచితం గా అందిస్తూ ముందుకెళుతున్నట్లు తెలిపారు. పేద , బడుగు , మధ్య తరగతి వర్గాలకు, రాష్ట్ర బడ్జెట్టు కు అప్పులు లేకుండా ప్రజలు కట్టిన పన్నుల తోనే ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్న పార్టీ ఆఫ్ అన్నారు. దేశ రజ కీయాలని మలుపు తిప్పే ఈ ఎన్నికలలో అరవింద్ కేజ్రివాల్ నాయకత్వం లో ని ఆమ్ ఆద్మీ పార్టి మరో సారి డెల్లి లో ప్రభుత్వం ఏర్పాటుకు మీ చేయూత నిస్తారని ఆశిస్తున్నాం. ఈ సమావేశంలో ఆప్ రాష్ట్ర నేతలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్‌లో ఘనంగా ఇండోర్ స్టేడియం, వ్యాయామశాల వార్షికోత్సవం

## రిపబ్లిక్‌డే స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదానోత్సవం





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఉన్న దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియం, వ్యాయామశాల 26వ వార్షికోత్సవం, రిపబ్లిక్‌డే స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. కాలనీలోని సాగి రామకృష్ణంరాజు సామాజిక భవనంలో జరిగిన ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నర్సింహ్మారావు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధురానగర్ కాలనీ అభివృద్ధి, సంక్షేమం విషయంలో మిగతా కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అదేవిధంగా చిన్నారులకు, మహిళలకు, వయోవృద్ధులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. కాగా రిపబ్లిక్‌డే స్పోర్ట్స్ మీట్‌లో ఈనెల 26న వివిధ అంశాల్లో ఏర్పాటు చేసిన పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, ఉపాధ్యక్షుడు మనోహర్‌రావు, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి సి.హనుమంతరావు, బి-బ్లాకు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు భరత్ గౌడ్‌ను సన్మానించిన ప్రొ. యుద్ధవీర్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన భరత్ గౌడ్ ను బిజెపి. మేదావుల సెల్ కన్వీనర్ కట్ట యుద్ధ వీర్ సోమవారం శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్, కే.నాగేశ్వర్ రెడ్డి మహంకాళి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు వినయ్, యువ మోర్చా నాయకులు సాగర్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది..

# మల్కాజిగిరి డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు.సోమవారం డీసీ రాజు అధ్యక్షతన మల్కాజి గిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమంలో కార్పొరేటర్, శ్రవణ్ వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డివిజన్ లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వివిధ అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆస్తి వివరాల్లో, అనేక మంది పేర్లు సరిగ్గా ఉండక పోవడంతో సంబంధితులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని కార్పొరేటర్ తెలిపారు. కొంత మంది సిబ్బంది ఉద్దేశ పూర్వకంగానే రోహింగ్యలకు, ముస్లింలకు ఇక్కడ ఓటు హక్కు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయమై తగు విచారణ చేయించాలని ఆయన కోరారు. అదే విధంగా సఫిల్ గూడ ట్యాంక్ బండ్ పైన నూతన టాయిలెట్స్



నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, శాని టరీ విభాగం ఎస్ ఎస్ శ్రీనివాస్, నాగరాజ్, రవి, నందుయాదవ్, అనిత, కౌశిక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా...విజయ గణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడ రాజానగర్ లో అత్యంత ప్రసిద్ధి గాంచిన విజయ గణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఆలయం నిర్మించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేట ర్ రాజ్ జితేంద్రనాథ్ తో పాటు ఆలయ కమిటీ నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమేష్ సింగ్, బుచ్చిరాములు, అమరేశ్వరరావు, ఆంజనేయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవనశైలి అలవాట్ల వల్లే యూరో-అంకలాజికల్ క్యాన్సర్లు

▶▶ ప్రతి 120 మందిలో ఒకరికి ప్రోస్టేట్ క్యాన్సర్ ▶▶ ఆలస్యంగా చికిత్సలకు వెళ్తున్న భారతీయులు, ఎక్కువగా సంభవిస్తున్న మరణాలు ▶▶ ఏఐఎన్యూ సీనియర్ యూరాలజిస్టు డాక్టర్ మహ్మద్ తైఫ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మూత్రకోశ వ్యవస్థతో సంబంధం ఉన్న క్యాన్సర్లలో ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, మూత్రాశయ క్యాన్సర్, వృషణాలు, పురుషాంగ క్యాన్సర్ లాంటివి ఉంటాయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ఈ క్యాన్సర్లు బాగా వేగంగా పెరుగుతున్నాయని ఏఐఎన్యూ హైటెక్ సిటీ శాఖలోని సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ మహ్మద్ తైఫ్ బెండిగెరి చెప్పారు. ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ఆయన దీని గురించి పలు వివరాలు తెలిపారు. భారతదేశంలో ప్రతి 120 మందిలో ఒకరికి ప్రోస్టేట్ క్యాన్సర్ ఉంటోంది. ప్రతి 220 మందిలో ఒకరికి మూత్రాశయ క్యాన్సర్, ప్రతి 450 మందిలో ఒకరికి కిడ్నీ క్యాన్సర్ ఉంటున్నాయి. దేశంలో ఉన్న అపార జనాభా, ప్రాంతీయ స్థాయిలో చూసుకున్నా ఇది చాలా ఎక్కువగానే కనిపిస్తుంది. ప్రస్తుత వైద్యవ్యవస్థపై ఇది తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తోంది. రోగుల్లో ఎక్కువశాతం మంది ఇప్పటికీ బాగా ముదిరిన దశలోనే చికిత్సలకు వెళ్తున్నారు. దానివల్ల మరణం సంభవించే ప్రమాదం ఎక్కువవుతోంది. అందువల్ల ప్రధానంగా రెండు విషయాలపై దృష్టిపెట్టాలి. ఒకటి.. ఈ క్యాన్సర్ల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం. రెండోది వేగంగా పెరుగుతున్న క్యాన్సర్ రోగులకు రోబోటిక్ శస్త్రచికిత్సల లాంటి అధునాతన సాంకేతిక మద్దతుతో ప్రస్తుతం ఉన్న క్యాన్సర్ చికిత్స సౌకర్యాలను పెంచడం అన్నారు.అవగాహన కల్పించడానికి దృష్టి సారించాల్సిన రంగాలలో, క్యాన్సర్ నివారణ అంశాల ఆవశ్యకతను గుర్తించడం. ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ప్రజలు చాలా సులభంగా చేయగలిగే పనుల అవసరాన్ని గుర్తించడం. తద్వారా ఈ క్యాన్సర్లపై పోరాటానికి ఒక ముందడుగు వేయాలి. ప్రజల జీవనశైలి విధానాలే వాళ్ల ఆరోగ్యాన్ని ప్రధానంగా నిర్ణయిస్తాయి. యూరో-ఆంకాలజికల్ క్యాన్సర్ల విషయంలో కూడా ఇది వర్తిస్తుంది. జీవనశైలి ఎంపికలకు ఇప్పటివరకు అత్యంత ముఖ్యమైనది ధూమపానం సమస్య. ధూమపానం యూరో-ఆంకాలజికల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని, ముఖ్యంగా మూత్రాశయం, మూత్రపిండాల క్యాన్సర్ ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతుందని నిరూపణ అయ్యింది.ధూమపానం మానేస్తే మూత్ర పిండాలు ,మూత్రాశయ క్యాన్సర్లను చాలావరకు నివారించవచ్చు. దీనిపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. పాశ్చాత్య దేశాల్లోని ఆహారం, జీవనశైలి అలవాట్లలో వచ్చిన మార్పులే అక్కడ క్యాన్సర్ల సంఖ్య పెరగడానికి కారణమని చెబుతున్నారు. ప్రాసెస్ చేసిన, జంక్ ఫుడ్ తీసుకోవడం శరీరంలో అధిక ఆక్సీకరణ ఒత్తిడిని సృష్టిస్తుంది, ముఖ్యంగా శారీరక శ్రమ లేకపోవడం, పండ్లు, కూరగాయలను తక్కువగా తీసుకోవడం కనిపిస్తోంది. మనలో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన, మెరుగుపరచాల్సిన జీవనశైలిలో ఇది ఒక ముఖ్యమైన అంశం. భారతదేశంలో చాలావరకు ఆలస్యంగా వైద్యుల వద్దకు వెళ్లడం వల్ల క్యాన్సర్ చికిత్స ఫలితాలు సరిగా ఉండట్లేదు. దీన్ని అధిగమించడానికి, తరచు వైద్య పరీక్షలు చేయించుకోవడం చాలా ఉపయోగకరమైన అలవాటు. దీనివల్ల అలాంటి వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు, తద్వారా సరైన ఫలితాలను సాధించవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి క్రమం తప్పకుండా వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటే సరిపోతుంది అని పేర్కొన్నారు.

# సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ లో దశలవారీగా మౌలిక సదుపాయాలు కల్పించి జిహెచ్ఎంసి పరిధిలో నెంబర్ వన్ డివిజన్ గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివి జన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీలో జిహెచ్ఎంసి నిధులు నుండి 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అధికారులతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ కాలనీలో మిగిలి ఉన్న మిగతా రోడ్లను సైతం త్వరలో నిర్మిం చనున్నట్లు తెలిపారు. కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్క రిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూదిని వెంకటేశ్వర్ రెడ్డి, కాంతారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాము, మమతా ,మల్లేష్ గౌడ్, మురళి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌పై జాతీయ వర్క్ షాప్

▶▶ ఆసక్తిగల వారు పేర్లు నమోదు చేసుకోవచ్చు

▶▶ వక్తలుగా ప్రముఖ అధ్యాపకులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ :గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లు, జనరేటివ్ ఏఐ అనే అంశంపై ఈ నెల 13-14 తేదీలలో జాతీయ వర్క్ షాప్ ను నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే వారికి ఆ రెండు అంశాలపై పరివర్తనాత్మక ప్రపంచంలో బలమైన పునాదిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఎల్ఎల్ఎంలు, జనరేటివ్ ఏఐ పద్ధతులను అమలు చేయడంలో వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్టు కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, డాక్టర్ బీ.ఎం.నాయుడు తెలిపారు. ఎల్ఎల్ఎం, జనరేటివ్ ఏఐల పరిచయం,ఏఐలో నీతి, సవాళ్లు, రియల్-వరల్డ్ అప్లికేషన్లు, కేస్ స్టడీస్ వంటి అనేక కీలకమైన అంశాలను ఈ రెండు రోజుల కార్యక్రమంలో విశదీకరిస్తామన్నారు. ఇందులో పాల్గొనే వారు వివిధ డొమైన్ లలో ట్రాన్స్ ఫార్మర్ ఆర్కిటెక్చర్ లు, జనరేటివ్ టెక్స్ట మోడళ్లు, మల్టీమోడల్ ఏఐ అప్లికేషన్ లతో సహా ఏఐలో అత్యాధునిక పురోగతులను అన్వేషించే అవకాశాన్ని కూడా పొందుతారని తెలిపారు.ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన రీసోర్స్ పర్సన్ లు ఆయా సెషన్ లకు నాయకత్వం వహిస్తారని, వారిలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉదగత, కోల్ కతా ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్ స్టిట్యూట్ ప్రొఫెసర్ అన్సుమన్ బెనర్జీ, ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్, బెంగళూరులోని శామ్ సంగ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ ప్రవీణ్ ఉన్నట్టు వారు పేర్కొన్నారు.ఈ వర్క్ షాపులో విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ స్థాయి విద్యార్థులు పాల్గొనవచ్చని, వారు ఏఐ, డేటా సైన్స్ రంగాలలో సమగ్ర జ్ఞానం, ఆచరణాత్మక అనుభవం, విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు, నెట్ వర్కింగ్ అవకాశాలు, ఈ రంగంలో భవిష్య పురోగతికి సంసిద్ధతను పొందవచ్చున్నారు.ఆసక్తి గలవారు ఈనెల 11వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, ఇతర్రతా వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ కె. కృష్ణ 99080 85343 లేదా డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి 98493 17334 లను సంప్రదించవచ్చని లేదా . / . కు ఈ-మెయిల్ చేయాలని నిర్వాహకులు సూచించారు.

# క్యాన్సర్ చికిత్సలో ప్రొఫెషనలిజం ముఖ్యం

• నేడు ప్రపంచ క్యాన్సర్ దినం

• డాక్టర్ నాగేంద్ర పర్వతనేని సీనియర్ కన్సల్టెంట్, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి కిమ్స్ ఆస్పత్రి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): క్యాన్సర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోగి శారీరక ఆరోగ్యం, భావోద్వేగ, సామాజిక, మానసిక శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. క్యాన్సర్ నిర్ధారణ కాగానే జీవితం అనిశ్చితిగా ఉంటుందని, లేదా మరణిస్తామన్న భయాన్ని రేకెత్తిస్తుంది. ఇది రోగి, వారి కుటుంబసభ్యుల్లో విపరీతమైన ఆందోళనకు దారితీస్తుంది. దీనివల్ల షాక్, అపనమ్మకం, విచారం, కోపం లేదా తమ భవిష్యత్తుపై నియంత్రణ లేకపోవడం వల్ల నిస్సహాయత రూపంలో బయటపడుతుంది. సాధారణంగా శస్త్రచికిత్స లేదా కీమోథెరపీ లేదా రేడియేషన్ లాంటి చికిత్సతో రోగికి ఎదురయ్యే శారీరక సవాళ్లు దీని తర్వాత ఉంటాయి. చికిత్స తర్వాత శారీరక సమస్యలు, నొప్పి లేదా మొత్తం జీవన నాణ్యతలో తగ్గుదల లాంటి దుష్ప్రభావాలు ఉండచ్చు. చికిత్స ఖర్చు, సామాజిక సంబంధాల్లో ఉండే ఒత్తిడి లాంటివి కూడా కొంత భయపెడతాయి. క్యాన్సర్ చికిత్స ఖరీదైనది. ఆరోగ్యబీమా లేకపోతే పెద్ద ఆర్థిక భారం కావచ్చు. చికిత్స చాలాకాలం ఉంటుంది. రోజువారీ జీవనానికి ఆటంకాలు కలిగించడం, సమాజంలో ఎలా చూస్తారనే ఆందోళన కారణంగా కుటుంబం, స్నేహితులలో బంధాలను కూడా ఇది దెబ్బతీస్తుంది. ఈ సవాళ్లు చాలావరకు ఒంటరితనం, అనిశ్చితికి దారితీస్తాయి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు నైపుణ్యం ఉండడం మాత్రమే సరిపోదు. రోగి శారీరక, మానసిక, సామాజిక అంశాలనూ పరిష్కరించే ప్రొఫెషనలిజం ఉండాలి. క్యాన్సర్ చికిత్సలో వైద్యులకు కరుణ, సహానుభూతి ఉండాలి. స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులతో సహా చాలామంది వైద్య సిబ్బందికి క్యాన్సర్ చికిత్స చేసే జ్ఞానం,నైపుణ్యం, అనుభవం ఉంటాయి. చాలామంది సాక్ష్యాల ఆధారిత చికిత్సలు చేస్తారు. ఇది చాలా ప్రభావవంతమైనది. అదే సమయంలో రోగి ఆలోచనలను అర్థం చేసుకోవడం వైద్యులకు చాలా ముఖ్యం. రోగి ఆందోళన ఏంటన్నది తెలుసుకోవడం, వాటిని సున్నితంగా..గౌరవంగా పరిష్కరించడం అవసరం. చికిత్స నిర్ణయాలు, ప్రాధాన్యతలలో వైద్యుడు రోగి ఆలోచనలను గౌరవించాలి. రోగి వ్యక్తిగత గోప్యతను ఎప్పుడూ కాపాడాలి. చికిత్సాకాలం అంతటా రోగి, వాళ్ల కుటుంబంతో స్పష్టమైన, నిజాయితీతో కూడిన కమ్యూనికేషన్ చాలా ముఖ్యం. వయస్సు, లింగం, జాతి, సామాజిక ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రోగులందరినీ హుందాగా, గౌరవంతో చూడాలి. భీమా కవరేజి ఉందా, లేదా సొంత డబ్బు ఖర్చుపెడుతున్నారా అనేది కూడా గమనించాలి. దీర్ఘకాలంలో అయ్యే ఖర్చు గురించి రోగి, కుటుంబంతో చర్చించాలి, బడ్జెట్ రూపకల్పన అవసరం. రోగి ఆర్థిక, సామాజిక నేపథ్యాన్ని బట్టి.. వైద్యుడు చికిత్స చేయాలి. అనవసరంగా ఖరీదైన పరీక్షలు, మందులు సూచించకూడదు. ఆకలితో ఉన్న వైద్యుడు ఎక్కువ సూచిస్తాడని చెబుతారు. వైద్య చికిత్స వల్ల పడే ఆర్థికభారం గురించి వైద్యుడు ఎల్లప్పుడూ ఆలోచించాలి. కొంతమంది వైద్యులు ఖరీదైన మందులు లేదా అనవసరమైన పరీక్షలను సూచించడం ద్వారా వారికి వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలు కలగొచ్చు. ఇందుకు చాలా కారణాలు ఉంటాయి. కొందరు వైద్యులు తర్వాత వచ్చే సమస్యల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, తమపై కేసులు నివారించడానికి ఎక్కువ పరీక్షలు రాస్తారు. మరికొందరు ఆర్థిక ప్రయోజనాల కోసం అలా చేస్తారు. అనవసరమైన పరీక్షలు, మందులను సూచించడం ద్వారా వైద్యులు చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది రోగికి సేవ చేయడానికి లంచం తీసుకోవడం లాంటిదే అవుతుంది. రోగి చికిత్స కంటే ఆర్థిక లాభానికి ప్రాధాన్యమిచ్చే వైద్యుల మనస్తత్వం దురాశ వల్ల కావచ్చు. నైతిక సూత్రాలు లేకపోవడం వల్ల అలాంటి వైద్యులు డబ్బుకు లొంగిపోతారు. వారిలో కొందరు తమ చర్యలను సమర్థించుకోవచ్చు. చికిత్స వల్ల ఆర్థిక భారం ఉన్నా..కొన్నిసార్లు ఖర్చులు ఆరోగ్య ప్రయోజనాలను మించిపోతాయని కొంతమంది వైద్యులు రోగులకు.కుటుంబాలకు సలహా ఇస్తారు . రోగి, వాళ్ల కుటుంబానికి చికిత్స సమాచారం, వారి ఎంపికలు, ఖర్చు గురించి పూర్తి సమాచారం ఇవ్వాలి. చికిత్స ఆరోగ్యాన్ని అందించడం కంటే సంపదను లాక్కుంటుంది అనిపించకూడదు. రోగి ఏం చేయాలి? రోగులు తమ ప్రతి అపాయింట్మెంట్ కంటే ముందు తమ పరిస్థితి, అందుబాటులో ఉన్న చికిత్స పద్ధతులను పరిశోధించాలి. ఆ తర్వాత చికిత్స ప్రణాళిక లేదా ఖర్చు గురించి అనుమానం వస్తే.. వారు సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలి. రోగి వద్ద తన చికిత్స రికార్డులు ఎప్పుడూ ఉండాలి. డాక్టర్ హడావుడిగా ఉన్నారనిపిస్తే, తమ ఆందోళనలను పట్టించుకోకపోతే అప్పుడు మీరు వేరే వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం. వైద్యుడు దుష్ప్రవర్తన లేదా అనైతిక ప్రవర్తనకు పాల్పడితే, నియంత్రణ అధికారులకు లేదా మెడికల్ బోర్డుకు ఫిర్యాదు చేయవచ్చని కుటుంబసభ్యులు తెలుసుకోవాలి. తోటి వైద్యులు కూడా, అలాంటివి గమనిస్తే వెంటనే ఫిర్యాదుచేయాలి. చెడ్డ వైద్యులను పట్టుకోవడం కష్టం, కానీ రోగికి మంచి వైద్యం అందుతుందని నిర్ధారించడానికి చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. కొందరు వైద్యులు మానిప్యులేటివ్ కౌన్సెలింగ్ పద్ధతుల ద్వారా దుర్వినియోగం, మరణాలకు జవాబుదారీతనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించవచ్చు. కొన్నిసార్లు వైద్య రికార్డులను తారుమారు చేయొచ్చు లేదా తప్పుడు విషయాలు సృష్టించడానికి, సాక్ష్యాలు దాచడానికి ఇతర వైద్యులతో కలిసి కుట్ర చేయవచ్చు. అవకతవకలు జరిగినట్లు అనుమానం వస్తే న్యాయ సలహా తీసుకోవడం ముఖ్యం. రోగి అవసరాలు, క్లినికల్ మార్గదర్శకాలు, వారి నైతిక సూత్రాలను కలిగి ఉన్న వైద్యుడి నిర్ణయ ప్రక్రియను చాలాఅంశాలు ప్రభావితం చేస్తాయి. ఏదేమైనా, ప్రొఫెషనలిజానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, చాలామంది క్యాన్సర్ రోగులు, వాళ్ల కుటుంబాల జీవితాలను వైద్యులు గణనీయంగా మార్చగలరు. అత్యంత సంక్లిష్టమైన క్యాన్సర్ వల్ల ఎదురయ్యే సవాళ్లను గౌరవం, ఆశతో నావిగేట్ చేయడంలో రోగులకు సహాయపడటానికి ఆసుపత్రుల సుపరిపాలన చాలా ముఖ్యం.

## అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ క్యాన్సర్ టీకా డ్రైవ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 2025: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) సందర్భంగా, అపోలో క్యాన్సర్ సెంటర్స్ క్యూర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత హెచ్పీవీ టీకా డ్రైవ్ను ప్రారంభించాయి. ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి నెలంతా జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మహిళలకు ఉచితంగా హెచ్పీవీ టీకాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్లోని అనాథ బాలికలకు కూడా ఉచితంగా టీకాలు అందిస్తున్నారు. అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, సర్వికల్ క్యాన్సర్ను పూర్తిగా నివారించేందుకు టీకాలు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం అని తెలిపారు. క్యాన్సర్ పై అపోహలను తొలగించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమని అన్నారు. సినీ నటి మీనాక్షి చౌదరి మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో భాగం కావడం గర్వంగా ఉంది. క్యాన్సర్ను ముందుగా గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్, హీమాటో ఆంకాలజిస్ట్




బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ నిపుణురాలు డాక్టర్ పద్మజా లోకిరెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆంకోసర్జన్ సార్కోమా స్పెషలిస్ట్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్వీఎస్ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత టీకా డ్రైవ్ ద్వారా క్యాన్సర్ను ముందుగా గుర్తించి నివారించేందుకు అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఖైరతాబాద్ నియోజకవర్గం లోని బంజర హిల్స్ డివిజన్ రోడ్ నెంబర్ 11 ఉదయ్ నగర్ బంజారాహిల్స్ లో వసంత పంచమిని పురస్కరించుకొని శ్రీ శ్రీ శ్రీ సరస్వతీ దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకుల తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు రమణ , నజీర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/హైదరాబాద్**



## సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### ఆలయానికి పోటెత్తిన భక్తజనం

### ఆలయ ఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :వసంత (శ్రీ) పంచమి పర్వదినమును పురస్కరించుకొని శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో సోమవారం ఉదయం 4.30 ని.లకు శ్రీ సరస్వతి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము సామూహిక అక్షరాభ్యాసములు, అన్నప్రాసనలు నిర్వహించడం జరిగినది. అధిక సంఖ్యలో భక్తులు వారి చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకోవడం కొరకు దేవస్థానమునకు విచ్చేయగా ఆలయ అర్చకులు వారిచే అక్షర స్వీకార పూజలు నిర్వహించడం జరిగినది.
అక్షరాభ్యాసముల వద్ద భక్తులకు ఎండల నుండి ఉపశమనం కొరకు టెంట్లు వేసి సౌకర్యవంతముగా ఏర్పాట్లు చేయడం జరిగినది. ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య ఆధ్వర్యములో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది భక్తులకు సౌకర్యవంతముగా అక్షర స్వీకార కార్యక్రమము నిర్వహించారు.

## కుల గణన జరగలేదు, ఐదు శాతం లేని శూద్రులకు,10శాంతం, 54 శాంతం ఉన్న బీసీలకు ఏమిస్తారు, రెడ్డి రిజర్వేషన్లా ఇవి, ఇదెక్కడి రాజ్యాంగం మాలమహా నాడు.జాతీయ అధ్యక్షులు. శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాజ్యాంగలో లేని, విదేశి కులాలను దేశంలోకి పంపిస్తున్న ఆర్ ఎస్. ఎస్, భావజాలంతో మోడీ రిజర్వేషన్ లను అగ్రకుల సామాజికవర్గాలకు రిజర్వేషన్ లు కట్టబెట్టడం ఒప్పుకోమని. అసలు రాష్ట్రంలో కుల గణన జరగలేదని తూతూ మంత్రంగా మమ అనిపించి కుల గణన చేశామని చేతులు దులు పుకుంటున్న ప్రభుత్వం, కులాల వారీగా లెక్కలు ప్రకటించాలని శ్రీకృాష్ణ డిమాండ్ చేసారు. రాజ్యాంగలో అగ్రకులకు చోటు లేదని పంబ్బతి గుర్తు చేశారు. కుల శాస్త్రీయత లే కుండా 5 శాంతం లేని సూద్ర కులాలకు, 10 శాంతం రిజర్వేషన్ లు ప్రధాని మోడీ ఎలా ఇచ్చారని, బీసీ ముసుగులో దేశాన్ని మోసం చేస్తున్న, ప్రధాని ఆటలు ఇక సాగవని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృాష్ణ ఎండ గట్టారు. 5శాతనికి మించి లేని అగ్రకులాలను 10శాతం గా చూపిస్తూ, 24 శాతంగా ఉన్న ఎస్సిలను 17 శాతనికి నికి పరిమితం చేసి, 60శాతం ఉన్న బీసీ లను, గిరిజనులను తక్కువ చేసి ప్రభుత్వం నివేదిక ఇవ్వడం వెనుక రాజకీయ కుట్రలు ఉన్నాయని ఈ కుల గణన పూర్తిగా అసంబద్ధమని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృాష్ణ తీవ్రంగా ఆరోపించారు. ఈ సర్వే అగ్రకుల నాయకులు చేయించి నట్లు గా ఉందని దీని వెనుక భారీ కుట్రలు ఉన్నాయని దీన్ని ఎట్టి పరిస్థితి లో ఒక సామజిక బాధ్యత కలిగిన సంఘం గా మాల మహానాడు ఒప్పుకోదని శ్రీకృాష్ణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ జనాభా కంటే వంద రెట్లు అన్ని రకాలుగా అభివృాద్ధి చెందిన అగ్రకుల నాయకులు తమ జనాభా ను ఎక్కువ చూపించి రాబోయే ఎన్నకల్లో లబ్ది పొందే విధంగా ఈ సర్వే చేయించారని గుర్తు సేనా సారు.

# స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి కుత్బుల్లాపూర్ ను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు.

సోమవారం 132 జీడిమెట్ల డివిజన్లోని సెయింట్ మోసెస్ హై స్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డి హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృూఢత్వం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్. ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, క్యూఎంఆర్ఎస్ఎంఏ చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్రానికి ఎందుకింత వివక్ష

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ధి చేకూరక పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా



కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, నియోజకవర్గ సీనియర్ నాయకులు, సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, యూత్ ప్రెసిడెంట్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 4 నుండి 28 వరకూ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

## ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తక్కువ ఖర్చుతో హెచ్‌పివి వ్యాక్సిన్ అందజేత

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 4 వ తేదీ నుండి 28 ఫిబ్రవరి తారీఖు వరకూ నిర్వహించబడే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకూ క్యాన్సర్ వైద్య నిపుణులచే ఉచిత ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. తదుపరి అవసరమైన వారికి 20 శాతం తగ్గింపుతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవడానికి వీలు కలపిస్తారు. అంతే గాకుండా ఫిబ్రవరి నెలంతా అత్యంత తక్కువ ఖర్చుతో హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకొనే సదుపాయాన్ని అందుబాటులోనికి తెచ్చారు. డోసు ఒక్కంటికి షుమారు 4 వేల రూపాయల ఖరీదైన ఈ వ్యాక్సిన్ ను కేవలం ఒక డోసు 1500 రూపాయలకే అందించనున్నాను. 9 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వయస్సు కలిగిన ఆడపిల్లలకు ఆరు నెలల వ్యవధిలో రెండు డోసుల ఇంజక్షన్లు వేయించుకోవాల్సి ఉండగా 15 నుండి 26 వయస్సున్న యువతులకు మూడు డోసుల వ్యాక్సిన్ అంటే ఆరునెలల వ్యవధిలో మూడు డోసులు వేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా రెండు డోసులు అవసరమున్నా లేదా మూడు డోసులు అవసరమున్నవారికి కూడా డోసు 1500 రూపాయలతోనే హాస్పిటల్ అందించనుంది. ఈ పథకం ఫిబ్రవరి మాసంలో మొదటి డోసు వేయించుకొన్న వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ సదుపాయాలను అవసరమైన వారు ఉపయోగించుకోవాలని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం పిలుపునిచ్చింది. ఈ పథకాలను వినియోగించుకోవాలనుకొనే వారు హాస్పిటల్ ను సంప్రదించవచ్చు.

# వరుణ్ డెవలపర్స్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

## ● నాణ్యమైన సేవలు, నమ్మకంతోనే మంచి వ్యాపారం ● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వరుణ్ డెవలపర్స్ కార్యాలయంలో వసంత పంచమిని పురస్కరించుకొని 2025 సంవత్సరం డైరీ అధికారిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమర్ హాజరై నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం వరుణ్ డెవలపర్స్ సి.ఎం.డి రమేష్ నాయుడు సంజయ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ నూతన క్రోధి నామ సంవత్సరంలో వరుణ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన కడ్తాల్, చౌటుప్పల్ వెంచర్ కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. నణ్యమైన సేవలు అందించడంలో వరుణ్ డెవలపర్స్ వారు ముందంజలో ఉంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరుణ్‌డెవలపర్స్ డైరెక్టర్స్ సంధ్య, ఆధ్య, మానస, అర్జున్, కస్టమర్లు, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బ్యాంకు ఉద్యోగి బహుముఖ ప్రజ్ఞ ఉన్న గట్టుపల్లి సీతారామా రావు కవి కథ రచయిత చిత్ర కారుడు గాయకుడు.విచిత్రాలు హాస్య కవిత్వం. కవి 6వ పుస్తకం ఇది.నేటి నిజం సంపాదకులు బైసాదేవదాసు ఆవిష్కరించారు.ఉమ్మడి సింగు అవార్డును సాహితీ వేత్త సాధన నర్సింహాచార్యులు కు ప్రధానం చేశారు.కవి గట్టుపల్లి పుట్టిన రోజు వసంత పంచమి కావడం విశేషం. ఆచార్య గౌరీ శంకర్ సభకు అధ్యక్షత వహించారుమనిషిని కవిత్వం మంచి వైపు నడిపిస్తుందని బైసా అన్నారు.కవి అరటి చెట్టువంటి వాడని ఆయన అన్నాడు.అధ్యయనం మంచి కవిత్వాన్ని జనింప చేస్తుందని అన్నారు.కవినే ముందుగా కవిత్వం సంస్కరిస్తుందని అన్నారు.గాయనీ గాయకులు-అరుణ ;రమాదేవి; రాధా; గోపీనాధ్ ; పద్మజ; వెం కటేశ్వర్ రావు ;రుక్మిణి -సీతా రామారావు సినీ గీతాలను ఆలపించారు.కోకా భ వాని పాల్గొన్నారు రచయిత అమ్మ శారదమ్మ పాల్గొన్నారు

# యువతీ యువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదు

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువతీయువకుల్లో సృాఎజనాత్మకతకు కొదువలేదని, స్వయం ఉపాధిలో యువత రాణించాలని కొలన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కొలన్ తులసీ రెడ్డి, కేటీఆర్ కాలనీ వాసులైన ఫణీ బొప్పన, వేమూరి వంశీల ఆహ్వానం మేరకు నిజాంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎస్ ఎస్ వి హైట్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్మస్ డైరీ పార్లర్ అవుట్ లెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు విద్యావంతులు అన్నిరంగాలలో ఉన్నతంగా ఎదగాలని వీరిరువురు కలిసి ప్రారంభించిన ఈ షాప్ మరెన్నో షాపులు నెలకొల్పేలా దినదినాభివృాఎద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షాపు యజమానులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 11డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏలూరి సత్య(నాని), పంగా శ్రీనివాసరావు, 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గంగాధర్, రావూరి మౌళేశ్వరరావు, కాలనీ సభ్యులు వేమూరి నాగరాజు, కాకర్ల ధర్మతేజ, అల్లూరిరాజు, శుధీర్ వర్మ, పాకలపాటి శ్రీను, గోపికృాఎష్ణ, రేణుబాబు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రావు మృతి పట్ల మాజీ మంత్రి సంతాపం



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు సుదర్శన్ రావు మృాఎతి పట్ల మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు.ఆదిత్యనగర్లోని సుదర్శన్ రావు నివాసాన్ని సోమవారం సందర్శించారు. ఆయన పార్థీవ దేహంపై పూల దండను వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సుదర్శన్ రావు మరణం పార్టీకి తీరని లోటుగా మాజీ మంత్రి అభివర్ణించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతునికి ప్రార్ధించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఖలీల్,అమీర్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణికుమార్,నాయకులు శేఖర్, షాబాద్ శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులున్నారు

# క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

## -డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఆమె తండ్రి జ్ఞాపకార్థం కెవిఎస్ రామశర్మ మెమోరియల్ ఫుట్ బాల్ కప్ టోర్నమెంటును నిర్వహించారు.ఈ టోర్నమెంటులో మోతినగర్ డాన్ బాస్కో హై స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీఆర్ఎస్,సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులు రన్నరప్ గా స్థానం పొందారు. విజేత జట్టుకు డాక్టర్ కోట నీలిమ ట్రోఫీని అందజేసి ప్రశంసించారు.మిగిలిన స్కూళ్ళ జట్టుల విద్యార్థులు పోటీతత్వాన్ని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెరుగుతుందన్నారు.అంతేకాకుండా శారీరక బలం,మానసిక ఉల్లాసం లభిస్తాయన్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.టోర్నమెంటును విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్జెఎంవిసి స్పోర్ట్స్,సెల్వరాజ్,అంథోనీ విన్సెంట్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ కేంద్ర ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు

## వినూత్న తరహాలో నిరసన తెలియ జేసిన డాక్టర్ రవి శేఖర్ రెడ్డి




అల్లాపూర్, మేజర్ న్యూస్ : బాబాసాహెబ్ జీ చేతకాని బీజేపీ కేంద్ర సర్కారుకి బుద్దిని ప్రసాదించాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికారిక యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి. వి. రవి శేఖర్ రెడ్డి నిధుల కేటాయివులో తెలంగాణాకి తీవ్ర అన్యాయం జరిగిన సందర్భముగా కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేసి ప్రత్యేకంగా వినతి పత్రాన్ని తయారు చేసి అంబేద్కర్ విగ్రహానికి అందజేసి వినూత్నమైన తరహాలో తీవ్ర నిరసన తెలియజేశారు .బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రాని జరిగిన తీవ్ర అన్యాయానికి తెలంగాణాకు చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు నైతిక భాధ్యత వహించాలని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్రం నుండి గెలిచిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికీ బడ్జెట్ లో తీవ్ర అన్యాయం జరిగిందని కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణిలో వ్యవహరించి నిధులు కేటాయించలేదని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు

# వైభవంగా శ్రీముత్యాలమ్మ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మథర్ థెరిస్సా కాలనీలోని శ్రీముత్యాలమ్మ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి అమ్మవారి విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ ప్రజలందరూ అమ్మావరికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటి నిర్వాహకులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తొటకూర వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు చామకూర మహేందర్రెడ్డి, మాజీ మేయర్లు మేకల కావ్య, దొంతగాని శాంతికోటేష్గౌడ్, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్గౌడ్ తదితరులు హజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేశారు.





ఈకార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు, బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, నాయకులు, కాలనీల ప్రజలు, భక్తులు,మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి 25వ వార్షిక వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, మహదేవపురంలో శ్రీమాత యోగాన్నపూర్ణేశ్వరి దేవాలయం 25వ వార్షిక మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరవగా, వేద పండితుల మధ్య యోగాన్నపూర్ణేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి ఫౌండర్ జగన్ గురూజీ, దేవాలయ ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వస్త్ర వ్యాపారం ఎంతో ఆదరణ పొందుతుంది

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : నేటి రోజుల్లో వస్త్ర వ్యాపారం ఎంతో ఆదరణ పొందుతుందని, నూతన వస్త్రాలు ఆకట్టుకునే డిజైన్లతో వినియోగదారులకు అందుబాటులో ఉంచితే వ్యాపారం దినదినాభివృఎద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పైప్ లైన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా టెక్స్ టైల్స్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు నరసింహ, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసులో డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం హయత్ నగర్ ప్రాంతాల్లోని బొమ్మల గుడి నుండి కుంట్లూరు రోడ్డుకు వెళ్లే ప్రధాన మార్గంలోని దుర్గా నగర్, విష్ణు నగర్ కాలనీ, శివం హిల్స్ కాలనీ వద్ద నుండి ప్రగతి నగర్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ వరకు రూ.23 లక్షలతో రోడ్డు పనులను చుట్టుపక్కల ఉన్న వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు కార్పొరేటర్ కి కృఎతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా శాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గా నగర్, శివం హిల్స్, ప్రగతి నగర్, ఆకాష్ నగర్, పవనగిరి కాలనీ, ప్రియదర్శిని కాలనీ,విష్ణు నగర్, రాజ రాజేశ్వరి కాలనీ, విజయనగర్ కాలనీ మరయు వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు మరయు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ గౌడ్‌ను సన్మానించిన బిజెపి నేతలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పలు జిల్లాలకు అధ్యక్షులను నియమించింది.అందులో భాగంగా గుండగోని భరత్ గౌడ్ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా జనరల్ సెక్రటరీ సోమ్లు సాయిరాం ఆధ్వర్యంలో పలువురు బిజెపి నేతలు భరత్ గౌడ్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఘనంగా సన్మానించి శుభాకాంక్షలను తెలియజేశారు. పార్టీ బలోపేతానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ కుమార్, సాయి చౌదరి,సందీప్,రామేశ్వర లాహోఠి తదితరులున్నారు.

# విఘ్నేశ్వరుని సేవించుకుంటే సర్వ విఘ్నాలూ తొలగిపోతాయి : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్: విగ్నేశ్వరుని సేవించుకుంటే సర్వ విఘ్నాలూ తొలగిపోతాయని, సకల కార్యాలూ సానుకూలమౌతాయని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. సోమవారం 125 – గాజుల రామారం డివిజన్ రావి నారాయణరెడ్డి (తూర్పు) కాలనీలోని వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మనం చేపట్టే కార్యంలో విఘ్నాలను తొలగించి వరాలను సిద్ధింప చేసే దైవం వరసిద్ధి వినాయక స్వామి అని, స్వామివారి దయతో ప్రజలకు అష్టైశ్వర్యాలు, సిరి సంపదలు చేకూరాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, నాయకులు చెట్ల వెంకటేష్, రావి నారాయణ రెడ్డి, (తూర్పు) కాలనీ ప్రెసిడెంట్ నారాయణ, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌కెడి నగర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- వనస్థలిపురం భక్త సమాజం వారిచే సరస్వతి పూజ
- పూజలో పాల్గొన్న సుమారు 80 మంది విద్యార్థులు
- కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారికి వనస్థలిపురం భక్త సమాజం కృతజ్ఞతలు






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వసంత పంచమిని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎస్‌కెడినగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి పూజా కార్యక్రమం జరిగింది. సుమారు 80 మంది విధ్యార్ధినీ, విధ్యార్థులచే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ప్రాంగణంలో భక్తి శ్రద్దలతో వేద పండితులు వంశీ కృష్ణ సారధ్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి దేవాలయం చైర్మన్ సోమారెడ్డి, సెక్రటరీ జానకిరామ్, మురళిలు హాజరై కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. విధ్యార్దినీ, విధ్యార్దులను సమీకరించడంలో భావన శ్రీనివాస్, శ్రీ మతి కృష్ణకుమారి, కామేశ్వర్‌రావు, దివ్యాన్ లు సహకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ప్రసాదాలు చేయించడానికి ఆర్ధికంగా సహకరించిన మంగపతిరావు, విధ్యార్దులు పూజ చేసిన తరువాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన అన్నముల బాపూజీ ప్రసాద్ దంపతులు, వేద పండితులకు తాంబూలాం కె. శేషాచలపతి, పెల్లూరి సత్యనారాయణమూర్తిలు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా దృక్పదంతో మహాకాళి రాజేశ్వరి మహిళా బృందం సహాయ సహకారాలు అందించారని, విధ్యార్దినీ, విధ్యార్దులకు కామేశ్వర్‌రావు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారని నిర్వాహకులు తెలిపారు. ఆర్గనైజింగ్ విభాగంలో మహంకాళి రామక్రిష్ణ ఎంతో కృషి చేశారని, పూజా ద్రవ్యాలు రవి శర్మ, సమకూర్చగా మహిళా భక్తులు, ఇతర భక్తులు అరటి పండ్లు, కొబ్బరికాయలు సమకూర్చినట్లు తెలిఆరు. ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యవర్గ సభ్యులు బిఎస్ఎస్ ఈస్ట్ జోన్ తరుపున సిహెచ్ దుర్గాప్రసాద్, సంస్కార భారతి తరుపున పెంటపాటి కృష్ణాదిశేషు, జాగృతి అభ్యుదయ సంఘం తరుపున భావన శ్రీనివాస్, సమాజ సేవకులు, పండితులు ఆచార్య వాసుదేవ లు ఈ కార్యక్రమంలో పాల్గొని పిల్లలను దీవించి అభినందించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి వనస్థలిపురం భక్త సమాజం తరుపున సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎర్ర కృష్ణ కుమార్



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కిమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎర్రగడ్డకు చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ మాజీ అధ్యక్ష్యులు ఎర్ర కృష్ణ కుమార్ ఎన్నికయ్యారు.ఈ మేరకు రాజ్యసభ సభ్యులు, డిసీసీ అధ్యక్ష్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఆదివారం కృష్ణకుమార్‌కు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం ఎర్రగడ్డలో కృష్ణకుమార్ మాట్లాడుతూ గత 28 యేండ్లుగా పార్టీలో కొనసాగుతూ నిర్వహించిన పలు పదవుల ద్వార ప్రజలకు సేవ చేయు అవకాశం అలాగే నేడు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించడం పార్టీకి సేవ చేయు ప్రతీ కార్యకర్తకు హస్తం పార్టీలో గుర్తింపు లభిస్తుందన్న మాటకు ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొంటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు అలాగే తనను ఈ పదవితో గౌరవించిన అనిల్ కుమార్ యాదవ్‌కు కృష్ణ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి మోసిన్ ఖురేషి , నాయకులు సర్దార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



కొంపల్లి మేజర్ న్యూస్ : 126 జగద్గిరిగుట్ట డివిజన్ కొండపై భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గరుడ వాహనంపై నిర్వహించిన స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్రఅశోక్, నాయకులు బాబుగౌడ్, శశిధర్, జైహింద్, మెట్ల శీను, బండ మహేందర్, అంజనేయులు యాదవ్, వెంకటేష్, దాసు, సుధాకర్, జయకృష్ణ, మహేష్, విఠల్, పాపిరెడ్డి, అజం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన నాంపల్లి జోన్ డిప్యూటీ ఈ.ఓ. బనోతు వెంకటేశ్వర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం ఆలియా ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోగల నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బనోతు వేంకటేశ్వర్లు తన కార్యాలయంలో ప్రత్యేకంగా జోన్ క్లర్క్ మహ్మద్ ఏజాజ్‌తోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం బనోతు వేంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాల పక్షాన నిలబడి,బడుగుల హక్కులకోసం దినపత్రిలో ప్రత్యేకంగా కథనాలు ప్రచురించి, అట్టడుగు,బడుగువర్గాల ఆదరణను చూరగొంటుందన్నారు. బి.సి.ల్లో ఐకమత్యంకోసం,బి.సి.ల హక్కుల సాధనకోసంకూడ సూర్య దినపత్రిక ఎంతో ప్రొత్సాహం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా సూర్య పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీనివాసపురంలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా క్రిష్టియన్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలిస్తు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది ఫెడరల్ స్పూర్తికి విరుద్ధం

## – ఇది కేవలం ఎన్నికల బడ్జెట్ : సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలను గమనిస్తుంటే ఫెడరల్ స్పూర్తికి విరుద్ధంగా సూచిస్తున్నాయని కాంగ్రేస్ పార్టీ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి మండిపడ్డారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నిరసిస్తూ సీఎన్.రెడ్డి ఆద్వర్యంలో ఆ పార్టీ నేతలు,కార్యకర్తలు రహ్మత్‌నగర్ కూడలిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు వారు మోదీ దిష్టి బొమ్మను దహనం చేసిన అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ పలు రాష్ట్రాల్లో రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన మంత్రి మోదీ సూచనల మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు కనిపిస్తుంది. బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏమీ మాట్లడకపోవటం ఏమిటని ప్రశ్నిస్తు వారు వెంటనే రాజీనామ చేయాలని సీఎన్.రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో అనంత్ డైమండ్స్ తెలంగాణ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ ప్రారంభం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్;అనంత్ డైమండ్స్ తెలంగాణ ఫ్లాగ్షిప్ షోరూమ్ను మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ శైలజా కిరణ్, కమీషనర్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్ ఏపీ రేఖా రాణి తో పాటు అనంత్ డైమండ్స్ అధినేత వెంకట భాను ప్రకాష్, విష్ణు ప్రియ కలసి జూబ్లీహిల్స్ రోడ్ నెం.46ఏ లో ప్రారంభించారు. అనంత్ డైమండ్స్ సంప్రదాయం ఆవిష్కరణల సమ్మేళనంతో భారతీయ క్లాసిక్ జ్యువెలరీలో అత్యంత ప్రసిద్ధి చెందిన కళను సూచిస్తాయి. కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించగలరని మార్గదర్శి ఎండి శైలజ కిరణ్ అన్నారు. ఆ విధంగా హార్డ్ వర్క్ చేయడం ద్వారానే భాను ప్రకాష్ విష్ణుప్రియ డైమండ్ రంగంలో రాణిస్తున్నారని ఆమె ప్రస్తావించారు. 13 సంవత్సరాల క్రితం విజయవాడలో తొలి బ్రాంచ్ ప్రారంభించారు అని తెలిపారు. అక్కడ నుంచి అంచలంచలాగా ఎదుగుతూ ఇవాళ హైదరాబాదులో బ్రాంచ్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. వాళ్ళకంటూ ఒక ప్రత్యేకమైన డిజైన్తో మంచి నాణ్యమైన ఆభరణాలను అందిస్తూ ఈ రంగంలో రాణించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఇలాగే మరిన్ని విజయాలు అందుకుంటూ ముందుకు పోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులతోపాటు మీ అందరి ఆశీస్సులు వారికి అందించాలని తెలిపారు.అనంత్ డైమండ్స్ గోల్డ్, డైమండ్స్లో అధునాతన క్రియేషన్స్ ఇది కొత్త తరం ఆధునిక వధువుల కోసం గోల్డ్, డైమండ్స్లో మనకి అనుగుణంగా తయారు చేయబడతాయి, ప్రతి రాయి యొక్క ఆకృఆతిని అనుభవజ్ఞులైన చేతితో జాగ్రత్తగా అధ్యయనం చేసి ఉత్తమ గ్రేడ్ ఎ వజ్రాలను ఎంచుకొని మన అభిరుచికి అదునుగా డిజైన్ చేసి ఇవ్వడం లో అనంత డైమండ్స్ ప్రత్యేకం అని రేఖ రాణి తెలిపారు. విజయవాడ లో పదమూడు సంవత్సరాలు మ అనుభవం తో ఇవుడు హైదరాబాద్ లో మా షోరూం అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందం మరియు మా కఠినమైన ఎంపిక ప్రక్రియ, బాధ్యతాయుతమైన సోర్సింగ్ మరియు నైవుణ్యం పట్ల నిబద్ధత, అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసిన వజ్రాలు ఆభరణంలో చేరేలా చూసుకోండి. మీరు కట్, క్లారిటీ, కలర్ మరియు క్యారెట్ సైన్స్లో పాజ్ లో ఈ రాళ్లను ఒక అద్భుతమైన కళాఖండంగా మరియు మిరుమిట్లు గొలిపే విధానంలో లో పొందుపరిచిన అద్భుతమైన కళాత్మకతను పరిశీలించండి అని ★వెంకట భాను ప్రకాష్ తెలిపారు. టెంపుల్ జ్యువెలరీ అనేది కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, మన గతానికి సుపరిచితమైన ఇంకా తెలియని సూచన. బంగారు ఆభరణాల విలాసవంతమైన చరిత్ర శతాబ్దాల క్రితమే ప్రారంభమైంది, మనలో చాలామంది మన ముత్తాతలను ఛాయాచిత్రాలలో చాలా అరుదుగా చూస్తారు, అయినప్పటికీ వారి ఆభరణాలు తరతరాలకు అందించబడుతున్నాయి. టెంపుల్ జ్యూయలరీ మా హోమ్ గ్రౌండ్ మరియు మేము చరిత్ర నుండి స్ఫూర్తిని పొంది భవిష్యత్తు కోసం వారసత్వాన్ని స్థాపిస్తాము. చక్కటి ఆభరణాల పట్ల మా అభిరుచి, ప్రశంసలు క్లాసిక్ డిజైన్లను తయారు చేయడంలో, వాటిని ఆశ్చర్యపరిచే అంశాలను జోడించడంలో ముందుంటాయి.జాదౌ జ్యువెలరీ, వెయ్యి సంవత్సరాల నాటి కళారూపం, వేడుకల యొక్క మాయా అంశాలను రూపొందించడానికి హస్తకళాకారుల సమూహాలు - ఘరియాస్, మీనాకర్, సునార్ - నిపుణుల నైపుణ్యం, సమ్మేళనం. అనంత్ డైమండ్స్ వద్ద, మీరు ఎంచుకోవడానికి మరియు మీ అనుకూల డిజైన్లను రూపొందించడానికి మా వద్ద చాలా డిజైన్లు ఉన్నాయి. మీ కలల ప్రకటన భాగాన్ని రూపొందించడానికి మీ స్థాపజనాత్మక భాగస్వామిగా మాతో పాలుపంచుకోండి.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యచేత వినయం, వినయం చేత జ్ఞానం, జ్ఞానం చేత ధనం, ధనం చేత అధికారం సంప్రాప్తిస్తాయి. దొంగలు దోచుకోలేనిది, నలుగురికి పంచగల శక్తి విద్యకు మాత్రమే ఉంది. సమాజంలో విద్య కలిగినవాడు ధనవంతుడి కన్నా గొప్పవాడని, ఎక్కడైనా బతకేయగలుగుతాడు. సోమవారం సకలవిద్యా స్వరూపిణి సరస్వతీ దేవి జన్మదినమైన వసంత పంచమి వేడుకలు 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి మాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, పాఠశాలలో నూతనంగా చేరబోతున్న చిన్నారులకు, పంతుల్లచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్, కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో వసంత పంచమి పండుగ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా, శాస్త్ర యుక్తంగా అక్షరాభ్యాసం జరుపబడింది. అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొని చిన్నారుల అక్షరాభ్యాసం అనే మొదటి అడుగు మహా సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రారంభించారు. విశేషంగా బాసరలో అమ్మవారి పాదాల దగ్గర పూజించినటువంటి కుంకుమ, మహా సరస్వతి అమ్మవారి యంత్రము బాసర నుంచి తెప్పించి చిన్నారులకు ఇవ్వడం జరిగింది. ఈ మహోత్సవంలో పాఠశాల చైర్మన్ శిరీష శంకర్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో వివక్షకు కాంగ్రెస్ నిరసన



దుండిగల్ మేజర్ న్యూస్ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షకు కాంగ్రెస్ నిరసనగా చేపట్టింది. తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. సోమవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపి నిధుల కేటాయింపులో అన్యాయం చేసినందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసింది. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా నియోజకవర్గ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హైదరాబాద్ జిల్లా టీజీవో డైరీ 2025 నీ శ్రీ ఆకునూరు మురళి విద్యా కమిషన్ చైర్మన్ గారికి బహుకరించడం జరిగింది.

# టెస్ట్ డ్రైవ్ చేస్తామని బైక్‌ల దొంగతనం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : టెస్ట్ డ్రైవ్ చేస్తామని బైక్ లను దొంగతనం చేసిన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాలు విక్రయించే ఒఎల్ఎక్స్ యాప్ ను ఆసరాగా చేసుకుని, టెస్ట్ డ్రైవ్ చేస్తామని, నమ్మించి బైకులను దొంగిలించే ముగ్గురు సభ్యుల ముఠాను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితులపై మియాపూర్, బాచుపల్లి, జగద్గిరిగుట్ట, కె పి హెచ్ బి పలు పోలీస్ స్టేషన్ పరిధిలలో కేసులు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 6 ద్విచక్ర వాహనాలు స్వాదీన పరుచుకుని, నిందితులను రిమాండ్ కు తరలించారు.



# టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా నియమితులయిన కుర్రాడి శ్రీనివాస్‌ను నియామక పత్రాన్ని అందజేసిన కేంద్ర సంఘం నేతలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: టిఎన్‌జిఓస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా కుర్రాడి శ్రీనివాస్‌కు పదోన్నతి కల్పిస్తూ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీలుకల్సి సోమవారం తగిన నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మారం జగదీశ్వర్,ఎస్.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శులుకల్సి సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను ముందుకు కొనసాగించాలన్నారు. ఉద్యోగులు సమస్యలే ప్రధాన భాద్యతగా భావించాలని,రాష్ట్రంలోనే హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో అగ్రస్థానంలో నిలిచిందని, అదే ఒరవడిని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం నూతన జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ మాట్లాడుతూ తనమీద ఎంతో నమ్మకంంచి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు కేంద్ర సంఘం అధక్షులకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం 'ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్(ప్రోగ్రాం)'గా రమేష్ సుంకసారి




ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్ : ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రోగ్రాం హెడ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ప్రోగ్రాం)గా రమేష్ సుంకసారి బాధ్యతలు స్వీకరించారు. ఆ పదవిని చేపట్టిన తొలి తెలంగాణ అధికారిగా ప్రత్యేక గౌరవం పొందారు. ఇప్పటికే ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ హోదాలో ఆయన బాతాఖాని, మధురిమ కార్యక్రమాల రూపకల్పనలో తనదైన ముద్రవేశారు. ఆదివారం వసంతపంచమి సందర్భంగా నిరాడంబరంగా రమేష్ సుంకసారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హాజరైన డ్యూటీ ఆఫీసర్లు, ఇంజినీర్లు, అనౌన్సర్లు , ఆకాశవాణి సిబ్బంది, విశ్రాంత అధికారులు..రమేష్ సుంకసారి ప్రోగ్రామ్ హెడ్ హోదాలో ఆకాశవాణి కీర్తి, ప్రతిష్టతలను వినూత్న, విజ్ఞాన కార్యక్రమాల ద్వారా ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు

## నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డ్స 2025,


# 32వ ఎడిషన్‌కు హైసియా ఆతిథ్యం

### ప్రభుత్వ ఎస్ టీపీఐ–హైదరాబాద్, ఐటీఈ అండ్ సీ డిపార్ట్ మెంట్ సంయుక్త నిర్వహణ, హాజరు కానున్నా సీఎం రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (బిజినెస్) :హైసియా (హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్) తన ప్రతిష్టాత్మక నేషనల్ సమ్మిట్ అండ్ అవార్డ్స 2025,32 ఎడిషన్ను ప్రకటించింది. 2025, ఫిబ్రవరి 11న హెచ్ఐసిసి (హాల్–1, 2,3)లో జరిగే ఈ సదస్సులో కాన్ఫరెన్స్, ప్రొడక్ట్ ఎక్స్ పో, యాన్యువల్ ఇండస్ట్రీ అవార్డ్స ఉంటాయి. ఈ సంవత్సరం శిఖరాగ్ర సమావేశం ఏఐ, బియాండ్ : భవిష్యత్తును పునర్ నిర్మాణం కోసంథీమ్ చుట్టూ కేంద్రీకృాఎతమై ఉంది. ఇది వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతిక భూభాగం,సమాజం, వ్యాపారాలపై దాని దీర్ఘకాలిక ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, వాటి పరివర్తన అనువర్తనాలు, సామాజిక పురోగతి, సంస్థాగత వృాఎద్ధి రెండింటినీ ఈ సదస్సు పరిశీలిస్తుంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏజెంట్ ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీల విప్లవాత్మక సామర్థ్యాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేస్తుంది, ఈ పురోగతి పరిశ్రమలను ఎలా పునర్ నిర్మాణం చేస్తుందో, అన్వేషిస్తుంది. లైఫ్ సైన్సెస్, సస్టెయినబుల్ సిస్టమ్స్ గ్రీన్ సాఫ్ట్ వేర్,ఇ గవర్నెన్స్ సిటిజన్ సర్వీసెస్, టాలెంట్, అంతకుమించి క్లిష్టమైన డొమైన్లలో కృాఎత్రిమ మేధ పరివర్తన అనువర్తనాలపై చర్చలు దృాఎష్టిపెడతాయి.హైసియా నేషనల్ సమ్మిట్ అవార్డ్స నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరిశ్రమ కార్యక్రమాల లో ఒకటి, మూడు దశాబ్దాలకు పైగా నగర సృాఎజనాత్మక సంస్కృాఎతి, అభివృాఎద్ధి చెందుతున్న స్టార్టప్ పరిశ్రమ, అనుకూలమైన వ్యాపార పర్యావరణ వ్యవస్థను ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి వందకు పైగా ఐటి పరిశ్రమ ప్రముఖులతో సహా వెయ్యి మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. అవార్డుల కార్యక్రమంలో, ఎగుమతులు, ఉత్పాదకత, ఉత్పత్తి అభివృాఎద్ధిలో ప్రధాన విజయాలు సాధించిన ఐటి, ఐటిఇఎస్ కంపెనీలు, స్టార్టప్ లను గౌరవించడానికి అవార్డులను ప్రదానం చేస్తారు.ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు హాజరుకానున్నారు. ముఖ్య అతిథులు ఐటీఈ అండ్ సీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎస్టీపీఐ డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్ పాల్గొననున్నారు.ఈ సందర్భంగా హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెళ్ల మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది జరిగే సదస్సు తమ అతిపెద్ద సదస్సు అవుతుందని, విస్తృాఎతమైన సదస్సు, డైనమిక్ ఎక్స్ పో,విభిన్న ప్రపంచ,జాతీయ ఆలోచనాపరుల శ్రేణిని కలిగి ఉందన్నారు. సాంకేతికత, వ్యాపారం, సమాజ భవిష్యత్తుపై వారి ఇన్సైట్లను పంచుకునే ప్రముఖ వక్తల అసాధారణ జాబితాను రూపొందించాము.హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు దాజీ (కమలేష్ డి. పటేల్)కి ఆతిథ్యం ఇవ్వడం మాకు గౌరవంగా ఉంది. సాంకేతిక పురోగతితో నడిచే డైనమిక్ మార్పుల మధ్య వ్యక్తులు అంతర్గత స్థితిస్థాపకత ,సమతుల్యత ఎలా పెంపొందించు కోవచ్చో అతని ప్రసంగం అన్వేషిస్తుందన్నారు. సృాఎజనాత్మకత నైతికత, మానవ ప్రవర్తన, సామాజిక పురోగతితో కలిసే కృాఎత్రిమ మేధ ఆధారిత భవిష్యత్తు వైపు ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో మాతో చేరడానికి మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గ్లోబల్, నేషనల్ లీడర్లు: కమలేష్ డి పటేల్ (దాజీ), హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకుడు, హెచ్ఎఫ్ఎస్ రీసెర్చ్ గ్లోబల్ సీఈఓ ఫిల్ ఫెర్ష్ట, తంపీ కోషి, ఓఎన్డీసీ ఎండీ ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.సుబ్రమణియన్, అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ సంగీతారెడ్డి, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి, ఈవై సీనియర్ పార్టనర్ సౌరభ్ చంద్ర, కామన్వెల్త్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కన్సార్టియం చైర్మన్, బోర్డు సభ్యుడు విజయ్ రాయ్ తదితరులు పాల్గొంటారు అని తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఎస్టీపీఐ డైరెక్టర్ సి.కవిత మాట్లాడుతూ..ఐటీ కంపెనీలు సాధించిన విజయాలు,తెలంగాణలో అభివృాఎద్ధి చెందుతున్న స్టార్టప్ లకు గుర్తింపుగా గత కొన్నేళ్లుగా హైసియా వార్షిక సదస్సు, అవార్డు లకు ఎస్టీపీఐ సహ ఆతిథ్యం ఇస్తోందన్నారు. గత కొన్నేళ్లుగా, ఐటి పరిశ్రమలో తాజా ధోరణులపై ఇన్సైట్లు, దార్శనికత, కార్యాచరణ ప్రణాళికను తీసుకురావడానికి హైసియా ఈ కార్యక్రమం ఇతివృాఎత్తాలను గుర్తిస్తోంది. ఈ సంవత్సరం థీమ్ ఏఐ బియాండ్: రీడిఫైనింగ్ ది ఫ్యూచర్ ప్రస్తుతం అత్యంత డిమాండ్ ఉన్న సమాచారం.2024 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ నుంచి ఎగుమతులు జాతీయ ఎగుమతుల్లో 16.8 శాతానికి పెరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఐజాక్ రాజ్ కుమార్, హైసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శేష ఎం రావు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్ లో గాలి దయాకర్, డి.పోచంపల్లిలో గాలి శ్రీరాములు వార్ల నూతన గృాఎహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి నూతన గృాఎహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ –ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ లో విద్య, వైద్య సేవలకు స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అత్యధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్ల కార్పొరేటర్‌లు, బీఆర్ఎస్ యువ నేతలు పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబందించిన వివిధ డివిజన్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆరు లక్షల విలువ చేసే చెక్కులను రోగులకు అందించారు.

## బీజేపీ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షుడు భారత్‌ను సత్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా నూతన అధ్యక్షునిగా నియమితులైన భరత్ గౌడ్‌ను అభినందిస్తూ శాల్వాతో సత్కరించిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ శుభాకాంఓలు తెలిపి నియోజకవర్గంలో బీజేపీ అభివృద్ధికి సహకరించి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, అజయ్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ మహంకాళి జిల్లా నూతన అధ్యక్షుడు భారత్‌ను సత్కరించిన మేధావి కన్వీనర్ కట్ట యుద్ధవీర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నయామకమైన భరత్ గౌడ్‌ను మేధావి సెల్ కన్వీనర్ కట్ట యుద్ధ వీర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కె. నాగేశ్వర్ రెడ్డి, మహంకాళి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు వినయ్, యువ మోర్చా నాయకులు సాగర్ మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనా శుభాకాంక్షలు తెలిపారు.